రేపు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

కేపీహెచ్‌బీ కాలనీ/మాదాపూర్, అక్టోబర్ 24: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతుందని గౌచ్చిబౌలి డీఈ పి.యాదగిరి ఓ ప్రకటనలలో తెలిపారు. ఈనెల 26వ తేదీన చందానగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు పరిష్కార వేదిక కొనసాగుతుందన్నారు. ఈ వేదికలో సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్, టెక్నికల్ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, కన్స్యూమర్ అఫైర్స్ సభ్యులు పాల్గొంటారన్నారు. విద్యుత్ డివిజన్ పరిధిలో దీర్ఘకాలిక సమస్యలు, విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లుల హెచ్చుతగ్గులు లాంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే... వెంటనే ఆ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 24 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 35, వంకాయ 40, బెండకాయ 65, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 70, కాకరకాయ 38, బీరకాయ 55, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 105, క్యారెట్ 45, కాలీఫ్లవర్ 23, దొండ 35, చిక్కుడు 80, గోరుచిక్కుడు 50, బీట్ రూట్ 31, క్యాప్సికం 70, ఆలుగడ్డ 37, కీరా 24, దోసకాయ 35, సొరకాయ 25, పొట్లకాయ (1) 20, కందగడ్డ 65, ఉల్లిపొరక 55 , ఉల్లిగడ్డ 50, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి 380, చింతపండు 140, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

కొండాపూర్, అక్టోబర్ 24:గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నల్లగండ్ల ఫ్లైఓవర్ కింద గుర్తు తెలియని మహిళ(60), కదలకుండా పడి ఉండటాన్ని గుర్తించిన వారు 100 డయల్ ద్వారా చందానగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా, సదరు మహిళ మృతి చెందినట్లు గుర్తించారు. ఆమెకు సంబంధించిన వివరాల కోసం చుట్టు పక్కల వారిని అడగగా.. స్థానికంగా భిక్షాటన చేసుకుంటూ, ఫ్లైఓవర్ కింద ఉంటున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరీక్షల ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్టు ఓయూ అధికారులు తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్(ఎల్‌డీ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్(హెచ్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్(ఏఎస్‌డీ) తదితర కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

డిగ్రీ ఆరోసెమిస్టర్ ఇన్‌స్టంట్ ఫలితాలు..

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్‌లో ఉంచినట్టు పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తదితరులు

దుండిగల్, అక్టోబర్ 24:కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పాలిట వరంగా మారిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లల పెండ్లి పుట్టినంటి వారికి భారం కాకూడదని భావించి నాటి సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లతోపాటు కో-ఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై ఆరా తీశారు. పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా పార్కుల్లో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడంతోపాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

కాలనీల్లో ప్యాచ్‌వర్క్ పనులు పూర్తి చేయాలి

వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీల్లో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రగతినగర్ శ్మశానవాటికలో బోర్‌వెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలోమేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, ఇన్‌చార్జి కమిషనర్ దిలీప్‌కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డులు తనిఖీ

సందర్శించిన రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ

సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ తదితరులు

దుండిగల్, అక్టోబర్ 24: సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అయితే వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయనే నెపంతో కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 55 నుంచి 226 వరకు మొత్తం 171 సర్వే నంబర్లలో అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడ్డట్టైంది. ఈ నేపథ్యంలోనే మధుసూదన్‌రెడ్డి కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు సేకరించినట్లు తెలుస్తున్నది. ప్రజలు, డాక్యుమెంట్ రైటర్స్‌తో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ మధుబాబు నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు సమాచారం. కాగా, రానున్న మూడునాలుగు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

బాలానగర్, అక్టోబర్ 24 : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. గురువారం ఫతేనగర్ వార్డు కార్యాలయం ఆవరణలో మేడిస్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య శిబిరంలో మహిళలు గైనిక్, ఆర్థోపెడిక్ సమస్యలు, జనరల్ బీపీ, షుగర్ రుగ్మతలలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలు కేవలం రూ.10 ఫీజు చెల్లించి వైద్య పరీక్షలు చేసుకోవచ్చని దవాఖాన వర్గాలు తెలిపాయి. ఆరోగ్య శిబిరంలో 200 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ మాట్లాడుతూ.. మేడిస్టార్ ఆసుపత్రి వారు సేవా దృక్పథంతో ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేయడం శుభపరిణామమన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాగునీటి పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, అక్టోబర్ 24: తాగునీటి పైప్‌లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రాజుకాలనీ అంబేద్కర్ భవనం వీధిలో కొనసాగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజుకాలనీ రోడ్డులో నడుస్తున్న తాగునీటి పైప్‌లైన్ పనులు సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు. జల మండలి అధికారులు పనులపై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా సీసీరోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ ఖాజా, పుష్పరాజ్, ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్‌గౌడ్, ప్రేమ్‌కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్‌టీఆర్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాగేష్ గౌడ్ భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత రామకృష్ణ గౌడ్, వాసు, కార్తిక్, వినీత్, భరత్, నర్సింహులు, నటరాజు, నవీన్, ముకేషన్, సౌందర్య, పార్వతి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. *– మియాపూర్, అక్టోబర్ 24*



చందానగర్‌లోని విశాఖ శ్రీశారదా పీఠపాలిత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొనసాగుతున్న 29వ బ్రహ్మోత్సవాల్లో గురువారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలంటూ భగవంతుణ్ణి ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. *– కొండాపూర్, అక్టోబర్ 24*

సూరారం కాలనీ నుంచి సికింద్రాబాద్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసులు పునఃప్రారంభించాలి



ఎమ్మెల్యే కేపీకి వినతిపత్రం అందజేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్ సభ్యులు

జీడిమెట్ల, అక్టోబర్ 24: సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, రాజీవ్ గృహ కల్ప నుంచి సికింద్రాబాద్, బాలానగర్ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని కోరుతూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్ సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కరోనాకు ముందు సూరారం కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు 20 బస్సులు నడిపేవారని, కరోనా అనంతరం కేవలం ఆరు బస్సు సర్వీసులను మాత్రమే నడిపిస్తున్నారన్నారు. దీంతో సూరారంకాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు జి.అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, సభ్యులు సత్యం, యు.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్‌పై రసాయనాల ప్రభావం

ఘాటైన వాయువులతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి

దుండిగల్, అక్టోబర్ 24: నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలపై రసాయన (విష)వాయువులు దాడి చేస్తున్నాయి. చీకటి పడిందంటే చాలు ప్రజలు ఆరుబయట గాలిపీల్చేందుకు ఇబ్బంది పడుతున్నారు. గత ఐదారు రోజులుగా కార్పొరేషన్ పరిధిలో ఇదే తంతు కొనసాగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఘాటైన వాసనలు వెలువడుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అదే సమయంలో శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వారు ఊపిరి పీల్చుకోలేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్, బాచుపల్లి, నిజాంపేట్‌కు చెందిన ప్రజలు రాత్రి వేళల్లో బయటకు వచ్చేందుకు జంకుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అయితే ప్రగతినగర్ సమీపంలో ఎల్ఈఫ్ ఇండస్ట్రీ ఉండటంతో అక్కడి నుండేమైనా రాత్రి పూట రసాయన వాయువులను వదులుతున్నారా..? లేదా ఐడీఏ బొల్లారంలోని పరిశ్రమలు ఈ రసాయన వాయువులు విడుస్తున్నాయా అనేది అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. పీసీబీ అధికారులు నిఘాపెట్టి రసాయన(విష)వాయువులు వదులుతున్న పరిశ్రమలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఇక్కడి వారు కోరుతున్నారు.

శ్మశానవాటికలో ఏర్పాట్లు చేయాలి

రానున్న దీపావళి పండుగను పురస్కరించుకొని శ్మశానవాటికలో సమాధుల వద్ద పూజలు చేసేందుకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని మూసాపేట జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసిన కార్పొరేటర్ సబీహాబేగం వినతిపత్రం అందజేశారు. అలాగే స్ట్రీట్‌లైట్లతోపాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌ను కోరారు. *– అల్లాపూర్, అక్టోబర్ 24*

బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు!

- లింగంచెరువు, ఊరచెరువుల పరిరక్షణ కరువు..
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం...
- శాఖల సమన్వయ లోపం.. అక్రమాలకు ఊతం

కొంపల్లి ఊరచెరువు చెరువులోకి వెళ్లే కాలువ బఫర్‌జోన్‌కు ఆనుకొని చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణం

కుత్బుల్లాపూర్, అక్టోబర్24: చెరువులు, కుంటల స్థలాలను పరిరక్షిస్తున్నామంటూ అక్రమ నిర్మాణాలను కూల్చివేతలతో ముందుకొస్తున్న హైడ్రా అధికారులు, మరో వైపు అదే చెరువు బఫర్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ప్రత్యేక్షంగా జరుగుతున్నా ఆదిలోనే అడ్డుకట్ట వేసేలా చూడాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. సరాసరి చెరువుకు సమీపంలోనే ఓ బహుళ అంతస్తుకు హెచ్ఎండీఏ అనుమతులు జారీ చేసిందంటూనే చకాచకా చేపడుతున్న నిర్మాణానికి నిబంధనలకు విరుద్ధంగా ఇరిగేషన్ అధికారులు ఏవిధంగా అనుమతులు ఇచ్చిందన్నది అంతు చిక్కడం లేదు. ఇదేమి తమ పరిధి కాదంటూ మున్సిపాలిటీ శాఖాధికారులు మిన్నకుండిపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఒకరికి ఒకరు సమన్వయం లేకుండా విధి నిర్వహణలు కొనసాగడం పట్ల ఇలాంటి అక్రమాలకు ప్రత్యేక్షంగా ఊతం పోస్తున్న చందంగా మారింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లింగం చెరువు, కొంపల్లి ఊర చెరువుల బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు నడుస్తూనే ఉన్నాయి. లింగం చెరువులో ఇటీవల నిర్మాణదారులు చెరువుకు సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం వెనకాల బఫర్‌జోన్‌లో ఓ ఇంటి నిర్మాణంతో పాటు మరో చోట చుట్టూ ప్రహరీ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీనికి తోడు కొంపల్లి ఊర చెరువు బఫర్‌జోన్‌లో ఓ బహుళ అంతస్తుల నిర్మాణం పూర్తిగా చెరువు కాల్వకు ఆనుకొని నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనిపై హెచ్ఎండీఏ అధికారులు ముందు వెనకాల ఏం చూసి ఇచ్చారో తెలీదు కానీ ఇరిగేషన్ శాఖా అధికారులు మాత్రం ఎన్ఓసీని ఏ ప్రాతిపదికన జారీ చేశారన్నది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆ రెండు శాఖలు అలా ఉంటే నిత్యం అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షించాల్సిన కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా ఇతర శాఖల అధికారులపై తోసిపుచ్చి చేతులు దులుపుకున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. ఆయా శాఖల అధికారుల మధ్య లోపించిన సమన్వయ లోపంతో నిత్యం చెరువు స్థలాల్లో అనేక అక్రమాలకు కేంద్రంగా కొంపల్లి మున్సిపాలిటీ మారడం గమనార్హం. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చెరువు స్థలాలను పరిరక్షించాలని కొంపల్లి, దూలపల్లి ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

దూలపల్లి లింగంచెరువు బఫర్‌జోన్‌లో అక్రమంగా చేపడుతున్న ప్రహరీ నిర్మాణం

దూలపల్లి లింగంచెరువు బఫర్‌జోన్‌లో ఇంటి నిర్మాణం..

శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం

దూలపల్లి లింగం చెరువు బఫర్ జోన్ల లోనే నిర్మాణాలు జరుగుతుండటం పట్ల శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే తమ సిబ్బందిని ఆయా నిర్మాణదారులకు నిర్మాణాలు చేపట్టరాదని పలుమార్లు సూచించినప్పటికీ నిర్మాణదారులు పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి తగు చర్యలు తీసుకుంటాం. ఇక కొంపల్లి ఊరచెరువు సమీపంలో ఉన్న బహుళ అంతస్తుల నిర్మాణంపై హెచ్‌డీఎం అనుమతులు ఉన్నాయని, దీనిపై ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలని చెప్పడం కొసమెరుపుగా మిగిలింది. *– శ్రీహరి, కమిషనర్ కొంపల్లి మున్సిపాలిటీ*

కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డులు తనిఖీ

సందర్శించిన రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ

సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ తదితరులు

దుండిగల్, అక్టోబర్ 24: సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అయితే వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయనే నెపంతో కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 55 నుంచి 226 వరకు మొత్తం 171 సర్వే నంబర్లలో అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడ్డట్టైంది. ఈ నేపథ్యంలోనే మధుసూదన్‌రెడ్డి కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు సేకరించినట్లు తెలుస్తున్నది. ప్రజలు, డాక్యుమెంట్ రైటర్స్‌తో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ మధుబాబు నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు సమాచారం. కాగా, రానున్న మూడునాలుగు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కన్వర్జెన్సీ సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. చిత్రంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, ఇతర అధికారులు

మియాపూర్, అక్టోబర్ 24 : శేరిలింగంపల్లి జోనల్ స్థాయిలో ఆయా శాఖలతో సమన్వయ సమావేశం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జోనల్ కార్యాలయంలో జరిగింది . సమన్వయ సమావేశానికి పోలీసు, ట్రాఫిక్, ఇంజినీరింగ్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, బయోడైవర్సిటీ, పట్టణ ప్రణాళిక, ఎస్ఆ